రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com
ప్రకాశం

జిల్లా వార్తలు
మంగళవారం | 10-3-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 612 పేజీలు: 2 వెల: రూ.7



- ప్రజల ఆరోగ్య భద్రతకు.. త్వరలో ఇన్సూరెన్స్ పాలసీ
- ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో 30 లక్షలతో నిర్మాణం
- ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తరిస్తున్నాం
- రోగుల సంఖ్యను బట్టి సేవలు పెంచుతాం
- ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం
- ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డులు
- ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద రోగులకు ఆర్థిక సాయం
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి భూమి పూజ

## దీర్ఘకాలిక వ్యాధులకు..
# ఆయుర్వేద వైద్యమే మేలు

**కందుకూరు, మార్చి 9 (జాతీయవార్త):** కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రాంగణంలో నూతనంగా మంజూరైన ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఆయుర్వేద చికిత్స విధానాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్ శాఖను ఏర్పాటు చేసిందన్నారు. అందులో భాగంగానే 30 లక్షలతో ఏరియా ఆసుపత్రిలో ఆయుర్వేద వైద్యశాలకు ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే కొత్తగా పంచకర్మ వైద్య సేవలు, అధునాతన లేబరేటరీ ఏర్పాటుతోపాటు అదనపు సిబ్బందిని నియమిస్తారన్నారు. షుగర్, బిపి, థైరాయిడ్, కొలెస్ట్రాల్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద వైద్యం చాలా మంచిదన్నారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చెప్పారు. అలాంటి వ్యాధులతో బాధపడేవాళ్లు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే జీవితం సంతోషంగా ఉంటుందన్నారు. వైద్యం అందక ఎవరూ చనిపోకూడదన్న ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను తీసుకొచ్చిందన్నారు. త్వరలో ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులు అందుతాయన్నారు. అత్యవసరం వైద్య సేవల కోసం, ఎవరైనా దరఖాస్తు చేసుకున్న రోజునే, రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఓసి మంజూరు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రతిరోజు వేల మందికి చంద్రబాబు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అన్ని సేవలను విస్తరిస్తున్నామన్నారు. రోగుల సంఖ్యను బట్టి, సిబ్బంది, ఇతర సౌకర్యాలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇంద్రాణి, ఆయుర్వేద వైద్యురాలు లక్ష్మీకుమారి, ఆర్ఎంఓ వెంకటరెడ్డి, డాక్టర్లు రమాప్రియ, మైథిలి, హరి చందన, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, శిగా తిరుపాలు, మువ్వల భూషయ్య, డిఈ పోతయ్య, ఏఈ రత్నం, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, బెజవాడ ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు, షేక్ సలాం, ముచ్చు శ్రీను తదితరులు పాల్గొన్నారు.







జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం



### ఎస్సైను సత్కరించిన సాంబయ్య

**లింగసముద్రం, మార్చి 9 (జాతీయ వార్త):** లింగసముద్రం ఎస్సై జి రాంబాబును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దపవని గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐని కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సైని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలిచెట్టి మాల్యాద్రి తదితరులున్నారు.

### నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి



**లింగసముద్రం, మార్చి 9 (జాతీయ వార్త):** మండలంలోని గ్రామాలలో నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి రాంబాబు చెప్పారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నూరు శాతం ఇంటి పనులు వసూలు చేసే విధంగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. ఇంటి పన్ను వసూలు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెలుగు సిసిలకు, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, జివిస్ఓ పూర్ణచంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థినులకు ఎమ్మెల్యే ఇంటూరి అభినందనలు



**కందుకూరు, మార్చి 9 (జాతీయవార్త):** ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలలో కందుకూరు పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 6వ తరగతి విద్యార్థిని సోమవరపు శ్రీ జోషిత గ్రాండ్ ప్రైజ్ కింద ల్యాప్ టాప్, 3వ తరగతి విద్యార్థిని గ్రీష్మ ట్యాబ్‌ను బహుమతులుగా అందుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో స్కూల్ నిర్వాహకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి సురేష్, ఏజీఎం అంజయ్య, ఆర్ ఐ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్ బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య, ఉపాధ్యాయులు, విజేతల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పొగాకు సమాఖ్య పాలక వర్గం గడువు పొడిగింపు

**ఒంగోలు, మార్చి 9(జాతీయ వార్త):** ఏపీ పొగాకు ఉత్పత్తిదారుల సహకార యూనియన్ పాలక వర్గం గడువును ప్రభుత్వం పొడిగించినట్టు ప్రభుత్వ ఎక్స్ అఫిషియో చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పొగాకు ఉత్పత్తిదారుల సహకార యూనియన్ నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ గడువును ఈ ఏడాది ఫిబ్రవరి 13నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులపై తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

# పాఠశాల అభివృద్ధికి సహకరించండి

- వక్తలు వెల్లడి
- పాఠశాలకు బెంచీలు, సౌండ్ సిస్టం పంపిణీ



**టంగుటూరు, మార్చి 9 (జాతీయ వార్త):** విజయ బ్యాంక్ వర్కర్స్ ఆర్గనైజేషన్ తరపున టంగుటూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందులూరునకు లక్ష రూపాయల విలువైన 15 విద్యార్థుల బెంచీలు, సౌండ్ సిస్టం ను అందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంవత్సరమే పాఠశాల ఉన్నత



పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిందని, పాఠశాలకు గ్రామ పెద్దలు బాగా సహకరిస్తున్నారన్నారు. పసుమర్తి సుబ్బారావు, వారి అసోసియేషన్ తరపున లక్ష రూపాయల విలువైన15 బెంచీలు, సౌండ్ సిస్టం అందించడం చాలా సంతోషమన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడానికి శాయశక్తుల కృషి చేస్తామని, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. రీజినల్ మేనేజర్ ఎస్.కృపా కిరణ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల వాతావరణం చాలా బాగుందని, విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల సిబ్బంది కృషి అభినందనీయమని అన్నారు. ట్రస్టీ పెసర్లంక ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు, సమాజానికి చేతనంత చేతనైనంత సహకారం అందించడానికి ఈ సంస్థను స్థాపించామన్నారు. సంస్థ తరపున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. స్థానిక బ్యాంక్ మేనేజర్ యం. జగదీష్ మాట్లాడుతూ పాఠశాలను ఎప్పుడు గమనిస్తుంటానని, విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నారని, పాఠశాలలో అదనపు తరగతులు నిర్వహిస్తుండడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి, వసతుల కల్పనకు ప్రతి ఒక్కరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉప్పలపాటి రామరాజు, దామచర్ల బసవయ్య, రామిశెట్టి దాసయ్య, మన్నం వెంకయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె.వి రజిని, వైస్ చైర్మన్ పి. వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది పీ కృష్ణారెడ్డి, సిహెచ్ శ్రావణ్ కుమార్, పి.రవిశంకర్, కె.భాస్కర్, పి.వెంకటేశ్వర్లు, టి.పద్మావతి, వి.విజయలక్ష్మి, మాధవి, సుందరి, కె.వసుంధర, బి. సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు సీపీఐను విజయవంతం చేయండి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు

**కందుకూరు, మార్చి 9 (జాతీయవార్త):** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 11వ తేదీ నుంయి జరిగే గడప గడపకు సిపిఐ కార్యక్రమం విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి బొజ్జ చంద్రమోహన్ అధ్యక్షతన సిపిఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా బూసి సురేష్ బాబు మాట్లాడుతూ దేశ ప్రజల భవిష్యత్తును ప్రధాని నరేంద్ర మోడీ తన చేతిలో పెట్టుకొని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై అధిక భారం మోపుతున్నారని ఆయన మండిపడ్డారు. దేశంలో బిజెపి పాలిత ప్రాంతాలు అనుబంధ పార్టీల ప్రాంతాల ప్రజల భవిష్యత్తు అతలాకుతలం అవుతున్నాయని బిజెపి చెప్పిందే వేదం అన్నట్టు అక్కడి పాలకులు పాలిస్తూ ప్రజలను ఇబ్బందులు పడుతున్న తరుణంలో అన్ని చోట్ల బిజెపికి ఎదురు తిరుగుతున్న పరిస్థితి ఉందని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తోపాటు వైసీపీ కూడా నరేంద్ర మోడీకి మద్దతు తెలుపుతూ తమ రాజకీయ భవిష్యత్తు కోసం పోటీ పడుతున్నాయని ఆయన అన్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు సిపిఐ రాష్ట్ర సమితి గడపగడపకు సిపిఐ నినాదంతో కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, కే మురళి, నరసయ్య, లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, ఉప్పుటూరి మాధవరావు, దుర్గా ప్రసాద్, కాకుమాని రవణమ్మ, ఓలేటి కల్పన, పులి నాగేశ్వరరావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు రాము తదితరులు పాల్గొన్నారు.




### కలెక్టర్ రాజబాబును కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, మార్చి 9 (జాతీయవార్త):** ప్రకాశం కలెక్టర్ రాజాబాబును సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాద పూర్వంగా కలిశారు. నియోజకవర్గంలో భూ సమస్యలు, కార్యాలయాల్లోని సిబ్బంది కొరతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు నియోజకవర్గంలో సమస్యలు, వాటిపరిష్కారాలపై సుదీర్ఘంగా చర్చించారు.

### కనిగిరిలో.. ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

- కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతిని కోరిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, మార్చి 9 (జాతీయ వార్త):** కనిగిరి ప్రాంతం ఫ్లోరైడ్ ప్రాంతం కావడంతో ఇక్కడి ప్రజలు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని, ఆసుపత్రిని ఏర్పాటు చేసేలా చూడాలని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతిని కోరిన ఎమ్మెల్యే ఉగ్ర కోరారు. పొదిలి మండలంలోని ఓబులక్కపల్లె గ్రామంలోగల శంకర విద్యాలయం సందర్శనకు స్వామీజీ వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ ప్రాంత సమస్యలపై ఆయనకు ఎమ్మెల్యే వివరించారు. కనిగిరి మండల పరిధిలోని పామూరు రోడ్డులో బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పాటు ప్రాంతంలో అరుణాచలగిరి ప్రదక్షిణ మాదిరిగా ఆలయం నిర్మించేందుకు అనువైన స్థలం ఉందని స్వామీజీకి తెలిపారు. ఆ భూమిని పరిశీలించాలని కోరారు. దీంతో పీఠాధిపతి విజయేంద్రసరస్వతి స్వామీజీ కనిగిరి ప్రాంతంలోని ట్రిపుల్ ఐటీ స్థలాన్ని పరిశీలించారు. బల్లిపల్లి వద్ద ఉన్న ట్రిపుల్ ఐటీ ప్రాంతం ఆలయ నిర్మాణానికి అనుకూలమైన ప్రాంతమని కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి తెలిపారు. ఈ ప్రాంతం ఎంతో ప్రశాంతమైన వాతావరణంతో ఉందన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546